Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

సోమవారం 23-02-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 256 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## రచయిత బొగ్గుల శ్రీనివాస్ కేసులో ట్విస్ట్..

### సుపారీ హత్యేనని తేల్చిన పోలీసులు



2 లో

## సమ్మర్ వేళ గుడ్ న్యూస్..

### ఇకనుంచి సత్వర విద్యుత్ సేవలు



2 లో

## రౌడీయిజం చేస్తే ఉపేక్షించేది లేదు

### బండి సంజయ్ మాస్ వార్నింగ్



2 లో

## కాకరకాయ కూర వండినందుకు

### తల్లిని చంపిన కొడుకు




2 లో

## ఏడాది పాటు దారుణం

### ఐదుగురు నిందితుల అరెస్ట్



2 లో

## ఢిల్లీ పోలీసుల బిగ్ ఆపరేషన్..

### ఆరుగురు ఉగ్రవాద అనుమానితులు అరెస్ట్



2 లో

## కేసీఆర్ కంటే.. రేవంత్ రెడ్డే వెరీ డేంజరస్



2 లో

# పార్టీలో నేనూ వ్యతిరేక ఎదుర్కొన్న..

## డీసీసీ శిక్షణ శిబిరంలో రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



2 లో

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (టీజీ 24): కాంగ్రెస్ పార్టీలో అందరి పని తీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని వచ్చిన అవకాశం దుర్వినయోగం చేసుకోవద్దని సూచించారు. ఆదివారం వికారాబాద్‌లో జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణా తరగతులలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. వారసత్వంగా అవకాశాలు ఎవరికీ రావని మనం చేసిన కష్టం, శ్రమ ఎప్పటికీ వృథాగా పోదన్నారు. శిక్షణను శిక్షగా భావించవద్దన్నారు. డీసీసీలుగా పార్టీ మమ్మల్నీ ఎన్నుకున్నది కాబట్టి ఈ జిల్లాపై మాదే ఆధిపత్యం మేమే అధిపతులం అని ఎవరైనా భావిస్తే అది మీరు చేసే మొదటి తప్పిదం అవుతుందన్నారు. డీసీసీ పోస్టు అనేది అధికారం కాదని ఇది కుటుంబ పెద్ద లాంటి బాధ్యత అన్నారు. పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే వారు ఉంటారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో కొత్తేం కాదని మహాత్మాగాంధీ నాటి నుండి కొనసాగుతోందని దీన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతే తప్ప మనల్నీ వ్యతిరేకిస్తున్నారు కాబట్టి అలాంటి వారిన పార్టీ నుంచి బయటకు తరిమేయాలని చూస్తే మీరు పార్టీకి కీడు చేసినవారవుతారన్నారు.

# ట్రంప్ సుంకాలు రద్దు చేస్తూ 'సుప్రీం' తీర్పు..

## మళ్లీ వారికే లాభం జరుగనుందా?



2 లో

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (టీజీ 24): అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన చరిత్రాత్మక తీర్పు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక అజెండాను ఒక్కసారిగా తలకిందులు చేసింది. అత్యవసర అధికారాలను (ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్) అడ్డం పెట్టుకుని విదేశీ వస్తువులపై విధించిన భారీ సుంకాలు రాజ్యాంగ విరుద్ధమని కోర్టు తేల్చిచెప్పింది. ఈ ఏడాది ఫిబ్రవరి వరకు అమెరికా ప్రభుత్వం వసూలు చేసిన సుమారు 130 బిలియన్ డాలర్ల నుంచి 175 బిలియన్ల డాలర్ల వరకు (రూ. 11.84 లక్షల కోట్ల నుంచి రూ. 15.94 లక్షల కోట్లు) పన్ను వసూళ్లను ఈ తీర్పుతో వెనక్కి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, ఈ భారీ రీఫండ్ ప్రక్రియలో అసలు బాధితుడైన 'వినియోగదారుడు' పూర్తిగా విస్మరించబడటం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తున్నది. గత ఏడాది కాలంగా ఆకాశాన్ని తాకిన నిత్యావసర ధరలతో అల్లాడిపోయిన సామాన్య అమెరికన్లకు ఈ తీర్పు న్యాయం చేస్తుందా అంటే, ప్రస్తుతానికి సమాధానం 'ప్రశ్నార్థకమే' అనిపిస్తున్నది.

ఆ డబ్బంతా కంపెనీలకే..

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వం ఈ సుంకాలను 'ఇంపోర్టర్స్ ఆఫ్ రికార్డ్' (దిగుమతి చేసుకున్న కంపెనీల)కు తిరిగి చెల్లించాలి.

# ముగిసిన మావోయిస్టు సాయుధ పోరాట అధ్యాయం

## అగ్రనేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి సరెండర్!



2 లో

న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (టీజీ 24): నాలుగు దశాబ్దాలకు పైగా దేశాన్ని ఉడికించిన మావోయిస్టు సాయుధ పోరాటం చరమాంకానికి చేరుకుంది. తెలంగాణ పోలీసుల సంచలన 'ఆపరేషన్ కగార్' లో భాగంగా మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, అగ్రనేత దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతితో పాటు పొలిట్ బ్యూరో మెంబర్ మల్లా రాజిరెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోయారు. అయితే, అగ్రనేతల సరెండర్ల విషయాన్ని అందరికంటే ముందే 'దిశ' వెలుగులోకి తీసుకురావడం పట్ల పాఠకుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

ఎస్ఐబి ఎదుట ఆ ఇద్దరు సరెండర్!

గత కొంతకాలంగా అజ్ఞాతంలో ఉంటూ ఉద్యమాన్ని నడిపిస్తున్న దేవ్‌జీ, తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) అధికారుల ఎదుట లొంగిపోయినట్లుగా తెలుస్తోంది. ఆయనతో పాటు మల్లా రాజిరెడ్డి ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులకు చిక్కారు. వీరిద్దరితో పాటు మరో 16 మంది కీలక మావోయిస్టులు సరెండర్ అయినట్లుగా సమాచారం. దీనిపై మరో రెండు రోజుల్లో పోలీసులు అధికారిక ప్రకటన చేస్తూ వారిని మీడియా ముందుకు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జగిత్యాల జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ పగ్గాలు చేపట్టారు. కేంద్ర కమిటీ సెక్రటరీగా ఉంటూ దేశవ్యాప్తంగా పార్టీ వ్యూహాలను ఆయనే రచించేవారు. అటువంటి అగ్రనేత లొంగిపోవడం పార్టీ ఉనికిని దాదాపుగా తుడిచిపెట్టినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం భూసేకరణ

### బాధితులకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ భరోసా

- మూసీ ప్రాజెక్టుపై హరీశ్ రావు విమర్శలు
- హుస్సేన్ సాగర్ నీటి ఆరోపణలు
- బాధితులకు సంతృప్తికర పరిహారం హామీ
- రాజకీయ లబ్ధి కోసం నిరసనలు
- మల్లన్న సాగర్ బాధితుల మృతులు
- ప్రతి పక్షాల వలనలో చిక్కరాదు హామీ



2 లో




# "దేశ వేదికపై నగ్న రాజకీయాలు"

## యూత్ కాంగ్రెస్ నిరసనలపై మోదీ ఆగ్రహం

- ➩"అంతర్జాతీయ వేదికను మురికి రాజకీయాలకు వాడుకున్నారు"
- ➩మీరట్ మెట్రో ప్రారంభోత్సవం అనంతరం మోదీ స్పందన
- ➩ట్రేడ్ డీల్ అంశంపై కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు
- ➩నిరసనలో పాల్గొన్న నేతల అరెస్టు
- ➩ఇండియా కూటమి పార్టీల నుంచీ కూడా విమర్శలు
- ➩దేశ ప్రతిష్ఠ దెబ్బతిన్నదంటూ రాజకీయ దుమారం

**న్యూస్ డెస్క్, 22 ఫిబ్రవరి (టీజీ 24)**

న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లోని యువజన కాంగ్రెస్ నాయకులు దూసుకొచ్చి.. అర్ధనగ్నంగా చేపట్టిన నిరసనలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో స్పందించారు. యూత్ కాంగ్రెస్ నిరసనలను ఖండించి మోదీ.. కాంగ్రెస్ మురికి రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. దేశంలోనే అతి పురాతన పార్టీ కాంగ్రెస్ సైద్ధాంతికంగా దిగజారిపోయిందని ఈ ఘటన స్పష్టం చేస్తోందని మోదీ దుయ్యబట్టారు. మీరట్ మెట్రో హైస్పీడ్ రైలు కారిడార్ ప్రారంభం అనంతరం ప్రదాని మోదీ మాట్లాడుతూ..

మిగతా 2 లో

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్

- కామారెడ్డి వెళ్ళే ప్రయత్నం
- కార్యకర్తల సమూహం
- పోలీసుల అదుపు
- బీజేపీ VS కాంగ్రెస్ వాతావరణం
- నేతల సవాళ్లు



2 లో

## గోద్రా ఘటన తర్వాత మోదీని విమర్శించా

### బీహార్ గవర్నర్ సెన్సేషనల్ కామెంట్స్

- గుజరాత్ అనుభవం
- తప్పుగా అర్థం చేసుకున్న నాయకుడు
- దృఢ సంకల్ప నాయకుడు
- ట్రిపుల్ తలాక్ చట్టం
- భవిష్యత్ గుర్తింపు



2 లో

# ప్రధాని ప్రసంగం దేశానికి స్ఫూర్తిదాయకం

### ☐ సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో మన్ కీ బాత్ వీక్షణ



ఇది కద నిజం, అత్తాపూర్ : అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్‌గూడాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 131వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా వీక్షించారు. డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, ప్రధాని మోడీ దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించిన అంశాలను అందరూ శ్రద్ధగా ఆలకించారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధిలో సామాన్యుల పాత్రను ప్రధాని ప్రశంసించడాన్ని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జయానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు నాయకులు ఎమ్. రాము, ఎమ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొని, మోడీ సందేశం ప్రజల్లో నింపుతున్న స్ఫూర్తిని గురించి చర్చించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 'మన్ కీ బాత్' వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

అనంతరం డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నెలా మనసులో మాట ద్వారా దేశంలోని మారుమూల ప్రాంతాల్లో జరుగుతున్న సామాజిక మార్పులను వెలుగులోకి తెస్తున్నారని కొనియాడారు. 131వ ఎపిసోడ్ వరకు విజయవంతంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం ప్రతి భారతీయుడికి దిక్సూచిగా మారిందని ఆయన పేర్కొన్నారు. అత్తాపూర్ డివిజన్ అభివృద్ధిలో కూడా ప్రధాని చూపిన బాటలోనే ముందుకు సాగుతామని, కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సాంకేతిక ప్రగతికి 'మన్ కీ బాత్' దిక్సూచి

### ● అత్తాపూర్‌లో ప్రధాని ప్రసంగాన్ని వీక్షించిన బీజేపీ శ్రేణులు

ఇది కద నిజం ,అత్తాపూర్, ఫిబ్రవరి 22: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన 131వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని అత్తాపూర్ డివిజన్, హైదర్‌గూడాలో ఘనంగా నిర్వహించారు. ప్లజంట్ పార్క్ కాలనీలోని బూత్ నెంబర్ 216 పరిధిలో, బీజేపీ రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లింగ్ రమేష్ నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాని ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించారు. ఈ సందర్భంగా దేశం సాధిస్తున్న విజయాలను, ముఖ్యంగా సాంకేతిక రంగంలో భారత్ చూపుతున్న చొరవను ప్రధాని వివరించారు. ప్రధాని మోడీ తన ప్రసంగంలో దేశ ప్రజల విజయగాథలను చాటిచెప్పేందుకు 'మన్ కీ బాత్' ఒక బలమైన వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సమ్మిట్ ప్రపంచ దేశాల నాయకులను, టెక్ సీఈఓలను, ఇన్నోవేటర్లను ఒకే చోట చేర్చిందని, రాబోయే కాలంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) శక్తిని ప్రపంచం ఎలా వినియోగించుకోబోతోందనే అంశంపై ఇది ఒక కీలక మలుపుగా నిలిచిందని ప్రధాని వివరించారు.



ఈ ప్రదర్శనలో భారతీయ స్టార్టప్‌ల ప్రతిభను చూసి ప్రపంచ దేశాల ప్రతినిధులు ఆశ్చర్యపోయారని ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా అమూల్ స్టాల్ ద్వారా పశువుల వైద్యంలో ఏఐ సాంకేతికతను వాడుతున్న తీరును, అలాగే ఏఐ సహాయంతో మన ప్రాచీన గ్రంథాలను, పాండులిపులను మరియు సంస్కృతిని నేటి తరానికి అనుగుణంగా ఎలా భద్రపరుస్తున్నామో ప్రధాని వివరించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ సాంకేతిక రంగంలో ప్రపంచానికి నాయకత్వం వహిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కో-కన్వీనర్ సాబాద విజయ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు నల్లింగ్ మహేందర్, కాకులారం రవీందర్, సార విశ్వనాథ్, శివ శంకర్ రెడ్డి, అత్తాపూర్ డివిజన్ దళిత మోర్చా ఉపాధ్యక్షులు ముత్తి రుకేష్ కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణను అప్పుల పాతాళానికి తొక్కిన రేవంత్ సర్కార్" డాక్టర్ శ్రవణ్ దాసోజు నిప్పులు



హైదరాబాద్ ,ఇది కద నిజం: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అంకెల గారడీతో మోసం చేస్తూ, రాష్ట్రాన్ని కోలుకోలేని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు ధ్వజమెత్తారు. జనవరి 2026 వరకు ఉన్న CAG (కాగ్) రిపోర్టును సాక్ష్యంగా చూపిస్తూ, రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న "ఆర్థిక దగా"ను ఆయన బట్టబయలు చేశారు.

ఆదాయం అంతా ఆభాసం.. బడ్జెట్ ఒక అబద్ధం!

"కాంగ్రెస్ పెట్టిన బడ్జెట్ ఒక అద్భుత దీపం కాదు.. అది ప్రజలను తప్పుదోవ పట్టించే ఒక అబద్ధాల పుట్ట," అని శ్రవణ్ దాసోజు మండిపడ్డారు.

లెక్కల గారడీ: రూ .2,29,720 కోట్ల ఆదాయం వస్తుందని బడాయిలు చెప్పి, జనవరి నాటికి తెచ్చింది కేవలం రూ .1,38,371 కోట్లు మాత్రమే (అంటే 60%!).

"ఏడాది ముగియడానికి రెండు నెలల ముందే 40% లోటు ఉందంటే.. ఇది పరిపాలన వైఫల్యం కాదు, ప్రజలను మోసం చేయడానికి గీసిన పక్కా ప్లాన్. లేని సంపదను ఉన్నట్లు చూపిస్తూ కాగితాల మీద కోట్లు కుమ్మరిస్తున్నారు."

రియల్ ఎస్టేట్ ఖతం.. ఎక్సైజ్ ఖాళీ!

'ఫ్యూచర్ సిటీ' అంటూ ఊదరగొడుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు అసలు పొంతనే లేదని ఆయన ఎద్దేవా చేశారు.

రియల్ ఎస్టేట్ కుదేల్: స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా రూ .19,087 కోట్లు వస్తాయని ఆశ పెట్టి, కేవలం రూ .12,345 కోట్లే రాబట్టారు. పెట్టుబడిదారులకు ఈ ప్రభుత్వం మీద నమ్మకం పోయిందని చెప్పడానికి ఇదే నిదర్శనం.

ఎక్సైజ్ ఫెయిల్యూర్: కనీసం మద్యం ఆదాయాన్ని కూడా సరిగ్గా అంచనా వేయలేని అసమర్థ స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. గతేడాది కంటే ఆదాయ శాతం పడిపోవడం వీరి చేతకానితనానికి పరాకాష్ట.

ఢిల్లీ యాత్రలు.. ఫోటో షూట్లకే పరిమితం!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వేస్తున్న ప్రదక్షిణలపై శ్రవణ్ ఘాటుగా స్పందించారు.

గ్రాంట్లు సున్నా: రూ .22,782 కోట్ల గ్రాంట్లు వస్తాయని ఆశపడితే, తెచ్చింది కేవలం రూ .4,213 కోట్లు (18% మాత్రమే).

"ఢిల్లీకి వెళ్లేది రాష్ట్ర ప్రయోజనాల కోసమా? లేక కేవలం ఫోటో షూట్ల కోసమా? 'బడే భాయ్' అంటూ మోదీ చుట్టూ తిరిగినా, పైసా నిధులు తేవడంలో సీఎం ఫెయిల్ అయ్యారు. ఖజానా ఖాళీ చేసి, ఢిల్లీలో టూరిజం చేస్తున్నారా?"

అప్పుల విస్ఫోటనం: పిల్లల భవిష్యత్తు తాకట్టు!

అత్యంత భయంకరమైన విషయం అప్పుల కుప్ప అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

చట్టం ఉల్లంఘన: అసెంబ్లీలో రూ .54,009 కోట్ల అప్పుకు అనుమతి తీసుకుని, జనవరి నాటికే రూ .69,148 కోట్లు అప్పు చేసేశారు (అంటే 128%).

"అప్పుల పరిమితిని దాటేసి, తెలంగాణ భవిష్యత్తును అంగట్లో పెట్టారు. అభివృద్ధి కోసం కాదు, కేవలం జీతాలు ఇవ్వడానికి, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు తెస్తూ రాష్ట్రాన్ని దివాళా తీయిస్తున్నారు."

తెలంగాణ ప్రజల పక్షాన డిమాండ్లు:

1. శ్వేతపత్రం విడుదల చేయాలి: ఆదాయం ఎందుకు తగ్గిందో, బడ్జెట్ అంచనాలు ఎందుకు తప్పాయో ప్రజలకు చెప్పాలి.
2. అప్పుల వివరణ: పరిమితికి మించి చేసిన అప్పులపై బహిరంగ వివరణ ఇవ్వాలి.
3. ప్రాజెక్టుల నిధులు: మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ, రైతుబంధు, ఆరు గ్యారంటీలకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారో స్పష్టం చేయాలి.
4. ఆర్థిక క్రమశిక్షణ: జీఎస్టీ , ఎక్సైజ్ ఆదాయం పెంచేందుకు ఉన్న ప్లాన్ ఏంటో బయటపెట్టాలి.

"తెలంగాణకు కావాల్సింది నిజాయితీతో కూడిన బడ్జెట్.. అప్పులతో ఊపిరాడనివ్వని పాలన కాదు. రేవంత్ మార్క్ మోసాలను ప్రజలు గమనిస్తున్నారు," అని డాక్టర్ శ్రవణ్ దాసోజు హెచ్చరించారు

# లడ్డూ కల్తీ పాపం జగన్‌దే.. నైతిక బాధ్యత వహించాలి!

### అమలాపురంలో గర్జించిన కూటమి నేతలు



అమలాపురం..తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రతపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నైతిక బాధ్యత వహించాలని రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం అమలాపురంలో కూటమి నాయకులు అమలాపురం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగన్ ప్రభుత్వ వైఫల్యాలను, తిరుమల పవిత్రతను దెబ్బతీసిన తీరును మంత్రి సుభాష్ డార్క్ రూమ్ పాలన చేసిన జగన్ చీకటి రాజకీయాలు మానుకోవాలన్నారు.

ముఖ్య నాయకుల వ్యాఖ్యలు:

గంటి హరీష్ బాలయోగి (ఎంపీ): "151 సీట్ల నుండి 11 సీట్లకు దిగజారినా జగన్ తీరు మారలేదు. సాక్షాత్తూ భగవంతుడి ప్రసాదం విషయంలోనూ అబద్ధాలు ఆడుతూ భక్తులను మోసం చేస్తున్నారు."

అయితాబత్తుల ఆనందరావు (ఎమ్మెల్యే): "గత ఐదేళ్ల జగన్ పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయి. తిరుమల పవిత్రతను కాపాడటంలో విఫలమైన వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్పారు." మాడ వీధుల్లో చెప్పులు వేసుకుని తిరిగి భక్తుల మనో భావాలను దెబ్బ తీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. ఈసారి 11 కాదు ఒకటే సీటు నీకు వస్తుందని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు.

దాట్ల బుచ్చిబాబు (ఎమ్మెల్యే): "వైసీపీ నాయకులు దేవుడిని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను వదిలిపెట్టే ప్రసక్తి లేదు."

పేరాబత్తుల రాజశేఖర్ (ఎమ్మెల్సీ): "అలిపిరి వద్ద మద్యం బాటిల్స్ పెట్టి అల్లరి చేసిన చరిత్ర కరుణాకర్ రెడ్డి అనుచరులది. వీరి అరాచకాలను ఆ వేంకటేశ్వర స్వామే చూసుకుంటాడు."

గుత్తుల సాయి (టీడీపీ జిల్లా అధ్యక్షులు): "ప్రతిపక్ష హోదా కోసం జగన్ భిక్షాటన చేస్తున్నారు. డార్క్ రూమ్ పాలనతో రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టేసిన వైసీపీ, ఇప్పుడు తప్పును కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది."

బిజెపి నాయకులు మోకా సుబ్బారావు

అంతర్వేదిలో రథాన్ని తగులు పెట్టించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని మోకా సుబ్బారావు మండిపడ్డారు. వైసీపీ మానసిక స్థితి రోజురోజుకూ దిగజారుతోందని, ఇప్పటికైనా తప్పు ఒప్పుకుని భక్తులకు క్షమాపణ చెప్పాలని నాయకులు హితవు పలికారు...

# నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



నెల్లూరు జిల్లా సైదాపురం (ఇది కద నిజం):-నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సైదాపురం మండల కేంద్రంలోని జగనన్న కాలనీ రాపూర్ రోడ్డుపై ఈ ప్రమాదం జరిగింది. చిమ్మచీకట్లో రోడ్డుపై నిలిపిన కంకర లోడుతో ఉన్న లారీని వెనుక నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు బంకాపూరి శశి (22), తోటకూర సంతోష్ (22)గా గుర్తించారు. వీరు చాగణం గ్రామానికి చెందిన వారిగా సమాచారం. ఢీకొన్న తీవ్రతకు యువకులు ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,సైదాపురం యస్.ఐ. క్రాంతికుమార్ ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# వానరాలకు ఉందో ఆహార సేకరణ కేంద్రం..




ఇది కద నిజం :మెదక్ జిల్లా నర్సాపూర్‌లో వానరాలకు ఆహార సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మెదక్-హైదరాబాద్ జాతీయ రహదారి (795-డి)పై నర్సాపూర్ అటవీ మార్గంలో ప్రయాణికులు, వాహన చోదకులు వేసే ఆహారం కోసం వందల సంఖ్యలో కోతులు రోడ్డుకు ఇరువైపులా వేచి చూస్తుంటాయి. ఈ సమయంలో అవి ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడుతున్నాయి. వాహనాలకు అవి అడ్డొస్తుండగా.. ప్రజలూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ సహకారంతో ఓ సంస్థ మెదక్ జిల్లా నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని అర్బన్ పార్కు వద్ద కోతుల ఆహార సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రంలో ఆహార దాతలు, సందర్శకులు అందించే ఆహారాన్ని సేకరించి వానరాలకు చేరవేస్తున్నారు. కోతులు తిరిగి అడవి లోపలికి వెళ్లేలా చేయడమే దీని ఉద్దేశం. ఈ మేరకు వాటి సహజ ఆవాసాలను తిరిగి సృష్టించి.. అక్కడ అవి స్వేచ్ఛగా జీవించేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనికి సమీపంలో ఏడాదంతా ఆహారం అందేలా 21 రకాల విభిన్న అటవీ ఫల వృక్షాలనూ పెంచుతున్నారు.



# సినిమా న్యూస్



## చైతన్యపురిలో అనుపమ సందడి



హైదరాబాద్ చైతన్యపురిలో సినీ నటి అనుపమ పరమేశ్వరన్ సందడి చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఓ జ్యూవెలరీ షోరూంను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూంలోని ఆభరణాల కలెక్షన్‌ను ఆమె పరిశీలించారు. ప్రారంభోత్సవానికి అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనుపమతో ఫొటోలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## నాని-సుజిత్ మూవీలోకి ఇద్దరు బాలీవుడ్ భామలు..



నేచురల్ స్టార్ నాని తాజాగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ది ప్యారడైజ్ సినిమాలో మాస్ అవతారంలో కనిపించబోతున్నాడు. క్లాస్ చిత్రాల హీరోగా పేరొందిన నాని, ఇప్పుడు పూర్తిగా మాస్ పాత్రల్లో ప్రయత్నిస్తున్నారు. 'దసరా' మరియు 'హిట్ 3' విజయాల తరువాత ఈ ప్రయత్నం మరింత ఆసక్తికరంగా మారింది. సినిమా షూటింగ్ పూర్తి కాకముందే, నాని తదుపరి చిత్రానికి 'ఓజీ' ఫేమ్ దర్శకుడు సుజిత్ తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ కొత్త యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నాని సరసన బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. పాన్ ఇండియా ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి త్రిప్తిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. అంతేకాక, మరో కీలక పాత్రలో అలనాటి అతిలోక సుందరి మాధురి దీక్షిత్ ను సంప్రదించినట్లు టాక్ వినిపిస్తోంది. ఆమె పాత్ర నాని తల్లి పాత్రనా లేక మరో కీలక పాత్రనా అనే విషయం ఇంకా సస్పెన్స్‌గా ఉంది. ఒకవేళ మాధురి దీక్షిత్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఇది ఆమె తొలి తెలుగు సినిమా అవుతుంది. సుజిత్, నానిని ఇప్పటివరకు చూడని విధంగా స్టైలిష్‌గా ప్రదర్శించడానికి భారీ ప్లాన్ సిద్ధం చేశాడట. ఈ వార్తలపై అధికారిక ప్రకటన త్వరలో రాబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

## 'జై హనుమాన్' మొదలైంది..



సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'జై హనుమాన్' ఒకటి. ఎప్పుడో ప్రకటించిన ఈ సినిమా.. పట్టాలెక్కేందుకు ఆలస్యమవుతూ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు హంపీలోని అంజనాద్రి బెట్ట వేదికైంది. రిషబ్‌శెట్టి దంపతులు , తేజ సజ్జా , దర్శకుడు ప్రశాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు. సంబంధిత వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.ఇతిహాసంతో కూడిన సూపర్‌హీరో మూవీ 'హను-మాన్'కు 'జైహనుమాన్' సీక్వెల్. ఈ రెండూ 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'లో భాగమే. శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏంటి? దాన్ని నిలబెట్టుకోవడానికి ఏం చేశాడు? అన్న నేపథ్యంతో 'జై హనుమాన్' రూపొందుతోంది. ఈ సినిమాలో ఆంజనేయ స్వామిగా రిషబ్‌శెట్టి నటిస్తున్నారు. 'హను-మాన్'లో హనుమంత్‌గా నటించిన తేజ సజ్జా ఈ చిత్రంలోనూ అదే పాత్రలో కనిపించనున్నారు. మరో హీరో రానా దగ్గుబాటి ఓ కీలక పాత్ర పోషించే అవకాశాలున్నట్లు చర్చ జరుగుతోంది.

## 'మా ఇంటిబంగారం' రిలీజ్ అప్పుడే



గతేడాది 'శుభం'లో అతిథి పాత్రతో అలరించిన సమంత.. ఈ వేసవిలో థ్రిల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'మా ఇంటిబంగారం' . ఈ సినిమా విడుదల తేదీ తాజాగా ఖరారైంది. మే 15న రిలీజ్ చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికగా సమంత ప్రకటించారు.

దర్శకురాలు నందినిరెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సమంతతోపాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య నటిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తుండటం విశేషం. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. అందులో.. కుటుంబ సంప్రదాయాలకు విలువ ఇచ్చే కోడలి పాత్రలో అమాయకంగా కనిపిస్తూనే.. మరోవైపు యాక్షన్‌తో అదరగొట్టారు సమంత. నందిని- సమంత కాంబోలో ఇంతకుముందు 'జబర్దస్త్', 'ఓ బేబీ' సినిమాలొచ్చిన సంగతి తెలిసిందే.

మరోవైపు, మే 15న 'న్యూటన్స్ థర్డ్ లా' విడుదల కానుంది. కర్మ సిద్ధాంతం ఇతివృత్తంగా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న సినిమా ఇది. సుమంత్ హీరో. రాజేశ్ కర్ణ దర్శకత్వం వహిస్తున్నారు.

## కిల్లర్ సినిమా ఆకట్టుకుంటుంది



హీరోయిన్ జ్యోతి పూర్వాజ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కిల్లర్ టీజర్ హైదరాబాద్‌లో విడుదల అయ్యింది. డైరెక్టర్ సుకు పూర్వాజ్ ఈ సినిమాను మల్టీ లేయర్ స్క్రీన్‌ప్లే, సైఫై థ్రిల్లర్‌గా రూపొందించారని తెలిపారు. జ్యోతి పూర్వాజ్ ఆరేడు క్యారెక్టర్స్‌లో నటించి యాక్షన్ సీక్వెన్సులు పూర్తి చేశారు. టీమ్ సభ్యులు తమ అనుభవాలను పంచుకుని, సినిమా టెక్నికల్ క్వాలిటీపై నమ్మకం వ్యక్తం చేశారు. ట్రైలర్ త్వరలో రిలీజ్ అవుతుందని మేమర్స్ తెలిపారు.

## "ఇలా ఎవరు తినిపిస్తారు.?"






విడుదలకు ముందే ది కేరళ స్టోరీ 2 వివాదాలకు కేంద్రంగా మారింది. ముఖ్యంగా కేరళలో అధికార కమ్యూనిస్ట్ పార్టీ, ప్రతిపక్ష కాంగ్రెస్, అలాగే సీఎం పినరయి విజయన్ ఈ సినిమాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, కేరళను ఉగ్రవాద కేంద్రంగా చూపిస్తున్నారని విమర్శించారు. బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ కూడా సినిమా ట్రైలర్‌లో ముస్లింహిందూ కుటుంబ సీన్ చూపిన విధానాన్ని అసత్యంగా, సమాజాన్ని విడదీసే ప్రాపగండాగా అభివర్ణించారు. ఆయన చెప్పినట్లు, నిజ జీవితంలో ఎవరూ అలా బలవంతంగా బీఫ్ (గొడ్డు మాంసం) తినిపించరని, కనీసం కిచిడీ కూడా బలవంతం చేయరని చెప్పారు. సినిమా కేవలం డబ్బు సంపాదన కోసం తీసినట్లు, వాస్తవాలకు దూరంగా ఉందని విమర్శించారు. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, విపుల్ అమృత్‌లాల్ షా నిర్మాణంలో, ఫిబ్రవరి 27న థియేటర్లలో విడుదల కాబోతోంది.

## 7 ఫిలింఫేర్లతో.. సాయి పల్లవి అరుదైన రికార్డ్..

దక్షిణాది సినీ ఇండస్ట్రీలో గ్లామర్ కంటే నటనకే పెద్దపీట వేసే అతికొద్ది మంది హీరోయిన్లలో సాయి పల్లవి ఒకరు. మేకప్ లేకుండా వెండితెరపై మెరిసే ఈ సహజ నటి, తాజాగా తన ఖాతాలో మరో అరుదైన మైలురాయిని చేర్చుకుంది. తాజాగా జరిగిన ఫిలింఫేర్ అవార్డుల వేడుకలో 'అమరన్' సినిమాకు గాను ఉత్తమ నటిగా అవార్డు అందుకోవడంతో, ఆమె కెరీర్‌లో మొత్తం 7 ఫిలింఫేర్ అవార్డులు చేరాయి.

మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో మొదలైన ఆమె ప్రస్థానం, నేడు భారతీయ సినిమాలోనే అత్యుత్తమ నటిగా కీర్తించబడే స్థాయికి చేరింది. ఇప్పటివరకు ఆమె అందుకున్న ఫిలింఫేర్ అవార్డుల జాబితా చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే..

1. ప్రేమమ్: బెస్ట్ యాక్ట్రెస్ డెబ్యూ (మలయాళం) 2. ఫిదా: ఉత్తమ నటి (తెలుగు), 3. శ్యామ్ సింగరాయ్: ఉత్తమ నటి (తెలుగు) , 4. లవ్ స్టోరీ: ఉత్తమ నటి (తెలుగు), 5. గార్గి: ఉత్తమ నటి (తమిళం) , 6. విరాటపర్వం: ఉత్తమ నటి క్రిటిక్స్ (తెలుగు) ,7. అమరన్: ఉత్తమ నటి (తమిళం లేటెస్ట్)

ఒకే నటి వేర్వేరు భాషల్లో, విభిన్నమైన పాత్రలతో ఇన్ని అవార్డులు అందుకోవడం ఒక రికార్డు అనే చెప్పాలి. ముఖ్యంగా గతేడాది విడుదలైన 'అమరన్'లో ఇందు రెబెకా వర్గీస్ పాత్రలో ఆమె పండించిన భావోద్వేగాలకు ఫిలింఫేర్ జ్యూరీ ఫిదా అయిపోయింది. ప్రస్తుతం ఆమె చేతిలో హిందీలో 'రామాయణ' వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ వేగంతో వెళ్తే భవిష్యత్తులో ఆమె మరిన్ని రికార్డులు తిరగరాయడం ఖాయం.



## అసౌకర్యంగా అనిపించేది

నటి తాప్సీ దక్షిణాది చిత్ర పరిశ్రమపై మరోసారి కామెంట్స్ చేశారు. తన కొత్త సినిమా 'అస్సీ' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సౌత్ ఇండస్ట్రీలో తాను ఇబ్బంది పడినట్లు తెలిపారు. గ్లామర్ సన్నివేశాలు, పాటలకు సంబంధించి.. మరింత ఆకర్షణీయంగా కనిపించాలనే ఉద్దేశంతో ప్యాడెడ్ బ్రా ధరించాలని సౌత్ ఫిల్మ్‌మేకర్స్ తనపై ఒత్తిడి తెచ్చేవారని ఆరోపించారు. సినిమా సెట్స్‌లో వందలాది మంది ముందు ఇలాంటివి చెప్పడం అసౌకర్యంగా అనిపించేదన్నారు. దక్షిణాది, భోజ్‌పురి సినీ పరిశ్రమల్లో హీరోయిన్ల నాభిపై ఎక్కువగా దృష్టి పెడతారని వ్యాఖ్యానించారు. తాప్సీ కామెంట్లపై నెట్టింట చర్చ జరుగుతోంది.

